క్లుప్తంగా

స్టడీమెటీరియల్ పంపిణీ

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని ఎస్సీ గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు 81మందికి శుక్రవారం పీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణితం సబ్జెక్టుకు సంబంధించి స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిఆర్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు చెల్లం పాండురంగారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు హైమావతి, సీపీఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్‌రెడ్డి, రొయ్య రాములు, భిక్షం, హరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్‌గా అంజయ్య


అవార్డు అందుకుంటున్న అంజయ్య

నాగార్జునసాగర్ : క్షయవ్యాధి నివారణ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో నాగార్జునసాగర్ కమలానెహ్రూ ఏరియా ఆస్పత్రిలో ల్యాబ్‌టెక్నీషియన్‌గా పనిచేస్తున్న అంజయ్యకు జిల్లా స్థాయిలో ఉత్తమ ల్యాబ్‌టెక్నీషియన్‌గా అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ కొండల్‌రావు చేతుమీదుగా ఈ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ వ్యాధి నివారణాధికారి డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఉత్తమ ల్యాబ్‌టెక్నీషియన్‌గా అవార్డు తీసుకున్న అంజయ్యను ఆస్పత్రి డాక్టర్లు అభినందించారు.

బీమా చెక్కు అందజేత

త్రిపురారం : మండలంలోని పెద్దదేవుల పల్లి గ్రామానికి చెందిన సింగం బాలకృష్ణ ఇటీవల కాలువలో పడి మృతిచెందాడు. మృతుడు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండడంతో బీఆర్ఎస్ పార్టీ అందించే బీమా రూ.2లక్షలు మంజూరైంది. ఆ చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే భగత్ మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నరేందర్, ఎంపీటీసీ రాము, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ యాదవ్, వెంకన్న, పెద్దదేవుల పల్లి గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి


వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ

చింతపల్లి : హైదరాబాద్-నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిపై ప్రయాణించే వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని ఎస్ఐ బాలకృష్ణ అన్నారు. శుక్రవారం హైదరాబాద్-నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిపై మండల పరిధిలోని వింజమూరు వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాహనదారులు వాహనానికి దస్త్రాలను కలిగి ఉండాలన్నారు. హెల్మెట్, సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలన్నారు. నిబంధనలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది నర్సింహ, ముత్తులింగం, రాంబాబు తదితరులున్నారు.

టీబీపై అవగాహన ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

మిర్యాలగూడ అర్బన్ : టీబీ నివారణ దినోత్సవంలో భాగంగా 'టీబీ అంతం- మన పంతం' అనే నినాదంతో వైద్యశాఖ ఆధ్వర్యంలో ఆశలు, ఏఎన్ఎం లు పీహెచ్‌సీ వైద్యులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ కేశ రవి మాట్లాడుతూ టీబీ నివారణ ప్రతి ఒక్కరూ తమ బాధ్యత తీసుకుని టీబీ నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస సమరథ్, డాక్టర్ లక్ష్మీ ప్రసన్న, మోయిద్, సిహెచ్‌వో లు వెంకయ్య, శ్రీనివాస స్వామి, వాసుదేవారెడ్డి, వెంకటేశ్వర్లు, సోమ్లా, సైదా, నాగిరెడ్డి, కిషోర్, కవిత పాల్గొన్నారు.

నేత్ర దానం


లీలమ్మ (ఫైల్)

మిర్యాలగూడ అర్బన్ : పట్టణానికి చెందిన తిరునగరు లీలమ్మ(75) శుక్రవారం మృతి చెందారు. దీంతో వారి కుటుంబ సభ్యుల అంగీకారంతో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మిట్టపల్లి విజయ్ భాస్కర్ నేతృత్వంలో ఖమ్మం నేత్ర నిధికి ఆమె నేత్రాలను దానం చేశారు. దీంతో వైద్యులు నేత్రాలను సేకరించారు. లీలమ్మ మరణించినా మరొకరికి వెలుగునివ్వడం హర్షనీయం అని పలువురు కొనియాడారు.

గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం


దేవరకొండ : అవార్డులు అందుకున్న సర్పంచ్‌లతో ఎమ్మెల్యే రవీంద్రకుమార్, ఎంపీపీ


నిడమనూరు : అవార్డు అందుకున్న సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్


మిర్యాలగూడ : శ్రీనివాస్‌నగర్ సర్పంచ్‌కు అవార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు, తదితరులు

దేవరకొండ : గ్రామపంచాయతీల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండ ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ అవార్డులకు ఎంపికైన మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులను ఆయన ఘనంగా సన్మానించి అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, ఎంపీడీఓ శర్మ, ఎంపీటీసీ కొర్ర గౌతమి రాంసింగ్, ఆయా గ్రామపంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధితోనే గ్రామ స్వరాజ్యం

చింతపల్లి : గ్రామాల అభివృద్ధితోనే గ్రామ స్వరాజ్యం సాధ్యమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డులను ఆయన ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని, జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ, ఎంపీడీఓ రాజు, రైతుబంధు అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

మిర్యాలగూడ : రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అహర్నిషలు కృషిచేస్తుందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ నూకల సరళ అధ్యక్షతన నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన పాల్గొని రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఆయా గ్రామాల సర్పంచ్‌లకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అనంతరం అవార్డులు పొందిన శ్రీనివాస్‌నగర్, ధీరావత్‌తండా, యాద్గార్‌పల్లి, కురియాతండా, రాయినిపాలెం, లక్ష్మీపురం, వెంకటాద్రిపాలెం, వాటర్‌ట్యాంక్‌తండా గ్రామాల సర్పంచ్‌లను ఆయన శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్యోతిలక్ష్మీ, ఎంపీఓ కె.మాధవరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది, కార్యాలయ పాల్గొన్నారు.

ఉత్తమ గ్రామాలతో ఆదర్శంగా తెలంగాణ

నిడమనూరు : ఉత్తమ గ్రామాలతోనే ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణ మారుతుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. నిడమనూరు ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని ఉత్తమ పంచాయతీలుగా ఎంపికైన 14గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులను సన్మానించి అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, చేకూరి హనమతరావు, ఎంపీపీ బొల్లం జయమ్మ, వైస్ ఎంపీపీ బైరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, సర్పంచ్ మేరెడ్డి పుష్పలత, ఉన్నం శోభ, ఎంపీటీసీలు రాణి, సుగుణ అధికారులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : మండలంలో మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని నాలుగు గ్రామాలకు దీన్‌దయాళ్ ఉపాధ్యా సతత్ వికాస్ పురస్కారాలు దక్కాయి. ఆయా గ్రామాల్లో జరిగిన సుస్థిర సమగ్రాభివృద్ధి ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ఈ పురస్కారాలను ప్రకటించింది. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యాక్రమంలో ఎంపీపీ పోకల శ్రీవిద్య, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, పాములపాడు, గుర్రప్పగూడెం, ఆగామోత్కూర్, తోపుచర్ల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పోకల శ్రీవిద్య, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, సర్పంచులు యాతం లక్ష్మి, మంగ యాదయ్య, కర్ర వనమ్మ, ఆగా అఫ్జల్, ఎంపీఓ రవికుమార్, ఏపీఓ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సర్పంచ్‌లు గ్రామాభివృద్ధిలో పోటీ పడాలి

త్రిపురారం : సర్పంచ్‌లు గ్రామాభివృద్ధిలో పోటీ పడాలని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ పంచాయతీ అవార్డులు – 2023 కార్యక్రమంలో భాగంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ అవార్డుకు మండలంలో వివిధ కేటగిరిల్లో ఎంపికైన 15 గ్రామాల సర్పంచ్‌లకు జాతీయ పంచాయతీ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా అవార్డులు గెలుపొందిన సర్పంచ్‌లను శాలువాలు కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ పెద్దులు, ఎంపీపీ పాండమ్మ, జెడ్పీటీసీ ధనావత్ భారతీ, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చంద్రా రెడ్డి, ఎంపీపీ గౌరవ సలహదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మట్టయ్య, ఎంపీడీఓ అలివేలు మంగమ్మ, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

డిండి: దీన్‌దయాళ్ పంచాయతీ స్టేట్ వికాస్ జాతీయ ఉత్తమ అవార్డుకు ఎంపికైన మండలంలోని గ్రామంచాయితీలకు సంబందించి ఆయా సర్పంచ్‌లకు శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రశంస పత్రాలను ఎంపీపీ మాధవరం సునీత అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులకు శాలువా కప్పి సన్మానం చేశారు. 18 గ్రామ పంచాయతీలు మండల స్థాయి ఉత్తమ అవార్డుకు ఎంపికైనట్లు ఎంపీడీఓ గిరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వీరప్ప, ఎంపీఓ శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.


తిరుమలగిరి : అవార్డు అందజేస్తున్న ఎంపీపీ


డిండి : కిష్టరాయినిపల్లి సర్పంచ్‌కు అవార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే


వేములపల్లి : అవార్డు అందజేస్తున్న ఎంపీపీ శ్రీవిద్య, ఎంపీడీఓ, జెడ్పీటీసీ

పెద్దవూర : మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశ మందిరంలో మండల స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీలకు అవార్డులను ఎంపీపీ చెన్న అనురాధ శుక్రవారం ప్రదానం చేశారు. మండలంలోని 9 గ్రామ పంచాయతీలు పెద్దవూర, పర్వేదుల, బట్టుగూడెం, కుంకుడుచెట్టుతండా, కొత్తలూరు, చలకుర్తి, ఊట్లపల్లి, పోతునూరు, పెద్దగూడెం, నాయినవానికుంటతండా, చింతపల్లి, వెల్మగూడెం, పాల్తీతండా, తెప్పలమడుగు గ్రామాలను ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎంపికయ్యాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కూన్‌రెడ్డి విజయకుమారి, సర్పంచ్‌లు మనోహర్‌రెడ్డి, లింగయ్య, శ్రీను, కార్యదర్శులు ధాకునాయక్, విజయ్‌కుమార్, నాగిరెడ్డి, రవీందర్‌రెడ్డి, ముంతాజ్, కార్తీక్‌రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని సుంకిశాలతండాకు 2022–23 సంవత్సరానికిగాను మూడు విభాగాల్లో అవార్డులు వరించాయి. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సర్పంచ్ కేతావత్ జ్యోతిరామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి యాసిన్ అలీలకు ఎంపీపీ ఆంగోతు భగవాన్‌నాయక్ అవార్డును అందించి పూలమాలలు, శాలువాలతో సత్కరించి ప్రశాంస పత్రం అందజేశారు.

కొండమల్లేపల్లి : మండలంలో తొమ్మిది కేటగిరిల్లో 27 అవార్డులకు ఎంపికైన ఆయా గ్రామపంచాయతీల సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులను శుక్రవారం కొండమల్లేపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఎంపీడీఓ బాలరాజురెడ్డి, ఎంపీపీ దూదిపాల రేఖలు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శులు, సర్పంచులు, ఉప సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

హాలియా : కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ పురస్కారాలను అనుముల మండలంలోని పలు గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు అందుకున్నారు. మండలంలో 21 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 9కేటగిరీల లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు 27 పురస్కారాలను అందుకున్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం, ఎంపీడీఓ లక్ష్మి అవార్డులు, ప్రసంసా పత్రాలను అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీఓ బత్తుల వెంకటేశ్వర్లు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

అడవిదేవులపల్లి : జాతీయ పంచాయతీ అవార్డుల కింద 11 గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు వివిధ సేవా కార్యక్రమాల్లో జాతీయ పంచాయతీ అవార్డుల కింద 11 గ్రామాలకు చెందిన సర్పంచులు, పంచాయ కార్యదర్శులకు వివిధ అంశాల్లో భాగంగా అవార్డుల ప్రదానం చేశారు. శుక్రవారం స్థానిక రైతు వేదికలో 11 గ్రామాలకు చెందిన సర్పంచులు కొత్త మర్రెడ్డి, కుర్ర పకీరానాయక్, కుర్ర బాలునాయక్, ఆంగోతు బాల, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, వాసుదేవారెడ్డిలతో పాటు పలువురు సర్పంచ్‌లు, అధికారులున్నారు.

వేములపల్లి : గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు కృషిచేయాలని ఎంపీపీ పుట్టల సునీత అన్నారు. జాతీయ గ్రామ పంచాయతీల అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అవార్డులు పొందిన ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లకు జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మతో కలిసి ఆమె అవార్డులను అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, ఎంపీడీఓ అజ్మీరాదేవిక, ఎంపీఓ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు చిర్ర మల్లయ్యయాదవ్, దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, అంకెపాక రాజు, సాయిని సైదులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని బంగారుగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనమైత్రీ ఫౌండేషన్ సౌజన్యంతో పదోతరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని ఎంఈఓ బాలాజీనాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇంజమూరి కాటయ్య, జనమైత్రి వ్యవస్థాక అధ్యక్షులు డాక్టర్ మునీర్, సీనియర్ గేజిటెడ్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్‌నాయక్, ఫౌండేషన్ సలహాదారులు కె. దయాకర్‌రెడ్డి, ఉపాధ్యాయు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

దేవరకొండ : ఆరునెలలుగా పెండింగ్‌లో ఉన్న పంచాయతీ కార్మికుల వేతనాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో దేవరకొండ ఎంపీడీఓ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి సురేష్, జిల్లా ఉపాధ్యక్షుడు అంకూరి నర్సింహాలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు దర్శనం శ్రీను, మాతంగి ప్రేమ్, చెనమోని రాములు, గుండాల అంజయ్య, పబ్బు సైదులు, పగిళ్ల సాగర్, జల్దు భాస్కర్, సహదేవ్, రెడ్డి శంకర్, తిరుపతిగౌడ్, ఎర్ర భిక్షపతి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

హాలియా : పేరూర్ గ్రామానికి చెందిన షేక్‌రేష్మకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.17వేల చెక్కును స్థానిక మండల కేంద్రంలో శుక్రవారం ఎంపీపీ పేర్ల సుమతి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు రంజిత్ యాదవ్, ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు వెంకటయ్య, ఎంపీటీసీ రమేష్, సర్పంచ్‌లు సుధారాణినాగరాజు, చంద్రకళ కిరణ్, వెంకట్‌రెడ్డి, వెంకటమ్మ, వెంకట్‌రెడ్డి, లక్ష్మమ్మశ్రీను, స్వాతి పాల్గొన్నారు.

శ్రీనిధి రుణాలు వసూలు చేయాలి


మాట్లాడుతున్న భార్గవ్

మిర్యాలగూడ టౌన్ : శ్రీనిధి రుణాల వసూళ్లలో క్షేత్రస్థాయిలో సిబ్బంది ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా ఈనెల 31వ తేదీలోగా పూర్తిస్థాయిలో చెల్లించే విధంగా చూడాలని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ చైర్మన్ చాంబర్స్‌లో శ్రీనిధి బకాయిలపై ఎల్ఎల్ఎఫ్, రిసోర్స్ పర్సన్లు, ఓబీ సభ్యులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో ఆయన మాట్లాడారు. అందరూ సమన్వయంతో రుణాల రికవరీ జరిగేలా చూడాలన్నారు. ఈ విషయంలో పనితీరు మెరుగుపరుచుకోని వారిపై చర్యలు తీసుకోకతప్పదన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్‌సాగర్, శ్రీనిధి మేనేజర్ బి. సుధాకర్, టీఎంసీ పోతేపాక బక్కయ్య, సీవోలు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సీఆర్‌పీ పార్వతీఉన్నారు.

జానారెడ్డి మాటలు నమ్మి మోసపోవద్దు

త్రిపురారం : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే కాబోయే ముఖ్య మంత్రినంటూ జనంలోకి వస్తున్న జానారెడ్డి మాటలు నమ్మి ప్రజలు మరోసారి మోసపోవద్దని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అనుముల సుశీల నర్సింహ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో త్రిపురారం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి జెడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డితో కలిసి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల పార్టీ అధ్యక్షుడు నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ పెద్దులు, చంద్రా రెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, జానయ్య, శ్రీనివాస్, ధనలక్ష్మీ, నర్సిరెడ్డి, రామచంద్రయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంధత్వ నివారణకే 'కంటి వెలుగు'

హాలియా : అంధత్వ నివారణకే రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తుందని ఎమ్మెల్యే నోముల భగత్ పేర్కొన్నారు. శుక్రవారం హాలియా మున్సిపాలిటీలోని 5వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అదే విధంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ మైనార్టీ సంఘం గౌరవసలహాదారు షేక్ బషీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన మైనార్టీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ అబ్బాస్, ప్రధానకార్యదర్శి షేక్ దస్తగిరి, ఉపాధ్యక్షుడిగా కాశీంతో పాటు పలు మండలాల అధ్యక్షులు, కమిటీ సభ్యులను శాలువాలతో ఎమ్మెల్యే భగత్ సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా స్థానిక మసీదులో మౌలిక సదుపాయాలు కల్పించాలని ముస్లిం సోదరులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా తన సొంత ఖర్చులతో మసీదులో మౌలిక సదుపాయలు కల్పిస్తానని హామీ ఇచ్చి పవిత్రమైన రంజాన్ ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పార్వతమ్మశంకరయ్య, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మహేందర్‌రెడ్డి, జవ్వాజి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, కమిషనర్ వీరారెడ్డి, కౌన్సిలర్ ఉన్నారు.


హాలియాలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భగత్

జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి

మిర్యాలగూడ : జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో బీసీలకు 60శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లెపల్లి అంజి అన్నారు. శుక్రవారం దామరచర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీలకు 60శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 3,4 తేదీల్లో చేపట్టే 'హలో బీసీ– ఛలో ఢిల్లీ' కార్యక్రమంలో బీసీలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జనార్దన్‌గౌడ్, మోడిరాందేవ్, నరేష్‌గౌడ్, శంకర్‌గౌడ్, పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లెపల్లి అంజి


దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి


పూజలు చేస్తున్న మండలి చైర్మన్ గుత్తా, ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని నందిపాడులో గల శ్రీ సీతారామచంద్రస్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, కౌన్సిలర్ కర్నె ఇందిరాగోవింద్‌రెడ్డి, పాలరపు సత్యనారాయణలు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థ, పార్టీ నాయకులు నాగార్జునచారి, సైదిరెడ్డి, సైదులుబాబు, కూనల గోపాలకృష్ణ పాల్గొన్నారు.

ఉద్యోగ అవకాశాలు కల్పించడం అభినందనీయం

హాలియా : నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఆలోచన అభినందనీయమని మండల విద్యాధికారి బాలునాయక్ అన్నారు. ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఆకాంక్ష హైస్కూల్ నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ అందరి మన్ననలు అందుకోవడం హర్షణీయమన్నారు. ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళాలో 300 మందిపైగా యువత హాజరు కాగా అందులో 200 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాబురావునాయక్, ఆకాంక్ష హైస్కూల్ డైరెక్టర్ శ్రీను, ప్రిన్స్‌పాల్ రవికుమార్, యాదవ సంఘం నాయకులు గోవింద్ యాదవ్, కాశీ యాదవ్, సీనియర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అంజిబాబు, రమేష్, వివిధ కంపెనీ ప్రతినిధులు జగన్, అఖిల్, నరేష్, రాము, కోటి, ప్రసాద్, శివ యాదవ్, అనిల్, వంశీ, శేఖర్, ఖలీల్ పాషా పాల్గొన్నారు.


ఎంపికైన విద్యార్థులకు జాయినింగ్ పత్రాలను అందజేస్తున్న నాయకులు

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

గుర్రంపోడు : మండలంలోని పాల్వాయి గ్రామంలో శుక్రవారం రాత్రి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గాలి రవి కుమార్, రాష్ట్ర నాయకులు గోపాల్ రెడ్డి, విజయేందర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు భాస్కర్, పలు గ్రామాల సర్పంచ్‌లు, అనుముల, తిరుమలగిరి, పెద్దవూర ఎంపీపీలు, సుమతి పురుషోత్తం, భగవాన్ నాయక్, అనురాధ సుందర్ రెడ్డి పాల్గొన్నారు.


కార్యాలయాన్ని ప్రారంభిసున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

చిరుధాన్యాలతో రోగ నిరోధక శక్తి

మిర్యాలగూడ టౌన్ : చిరు దాన్యాలతోనే రోగ నిరోధక శక్తి పెరిగి మంచి ఆరోగ్యంగా ఉండవచ్చని మిర్యాలగూడ అర్బన్ సీడీపీవో రేఖ మమత అన్నారు. శుక్రవారం మండలంలోని యాద్గార్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి, జయలక్ష్మి, సత్యలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు నాగవెళ్లి ఉపేందర్ తదితరులున్నారు.

దేవరకొండ : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందని దేవరకొండ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్.రాధ అన్నారు. శుక్రవారం దేవరకొండ మండల పరిధిలోని పద్మట్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పౌష్టికాహారం, చిరుధాన్యాల్లో లభించే పోషక విలువలపై ఆమె అవగాహన కల్పించారు.

పెద్దవూర : పౌష్టికారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్దిస్తుందని ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు ఏసీడీపీఓ సువర్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ బాషిపాక కమలాభాయి, ఎస్ఓ జ్యోత్స్న, ఉపాధ్యాయులు నాగలక్ష్మీ, సరిత, అరుణ, స్రవంతి, క్రాంతికుమారి పాల్గొన్నారు.


కొండమల్లేపల్లి : అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్

కొండమల్లేపల్లి : సంపూర్ణ ఆరోగ్యానికి పోషక ఆహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తిప్పర్తి రాధ అన్నారు. పోషన్ పక్షోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని గుడితండా అంగన్‌వాడీ కేంద్రంలో పోషక ఆహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రమేష్, సర్పంచ్ అంజమ్మ, బావోజీ, ఎన్.వినోద్‌నాయక్, ఎన్.విజయ, వి.బాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

అడవిదేవులపల్లి : ఆంగోతు నాగేశ్వర్‌రావు ప్రథమ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు శుక్రవారం మండలంలోని చాంప్లాతండలో ఆలంపూర్ సీఐ సూర్యనాయక్-విజయలక్ష్మి దంపతులు బహుమతులు అందజేశారు. వాలీబాల్, కబడ్డీ, క్రికెట్, చెస్, క్యారమ్, వ్యాసరచన పోటీలలో ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుచుకున్న వారికి బహుమతులు ప్రదానంతో పాటు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కుర్ర సెవ్యానాయక్, మాజీ ఎంపీపీ కూరాకుల మంగమ్మచిన రామయ్య, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను నాయక్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కొత్త మర్రెడ్డి, చాంప్లాతండ, జిలకర కుంటతండ సర్పంచులు బాలునాయక్, క్షుర్ర పకీరానాయక్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

మాడుగులపల్లి : మండలంలోని ఆగామోత్కూర్ గ్రామంలో శనివారం మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని 13 గ్రామాల బీఆర్ఎస్ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రేపు వేములపల్లిలో..

వేములపల్లి : ఈనెల 26న మండలంలోని రావువారిగూడెం గ్రామంలోని ఎంవైఆర్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్న ఆపార్టీ పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.